క్లుప్తంగా

వాసవీ మాతకు పుష్పాభిషేకం



కొయ్యలగూడెంలో వాసవీ కన్యకా పరమేశ్వరి మాతకు పుష్పాభిషేకం

కొయ్యలగూడెం: వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పుష్పాభిషేకం శుక్రవారం ఆలయంలో ఘనంగా నిర్వహించారు. కన్నాపురం రోడ్డులో కొలువు తీరిన ఆలయంలో దేవస్థానం ఆధ్వర్యంలో మహాలక్ష్మి దేవి అమ్మవారికి విశేష తిరుమంజన కార్యక్రమం, కన్యకా పరమేశ్వరి మాతకు పుష్పాభిషేకం నిర్వహించారు. యడవల్లి సీతారామచంద్రస్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు అలహరి శేషాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

పథకాలు అందించాలి

జంగారెడ్డిగూడెం: భవన నిర్మాణ కార్మిక సంక్షేమ పథకాలు వెంటనే అమలు చేయాలని ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు కేవీ రమణ డిమాండ్ చేశారు. ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం సమావేశం కొల్లి రాంబాబు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ నిర్మాణ కార్మికులకు పరిహారం అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నెల 8న ఆదివారం జంగారెడ్డి గూడెం ధర్మన్న స్మారక భవనంలో ఇఫ్టూ డివిజన్ మహాసభ నిర్వహిస్తామని తెలిపారు. ఆలేటి జోగి బాబు, కొల్లి వెంకటేష్, బేతాళ కిషోర్, తగరం అఖిల్ పాల్గొన్నారు.

సకల వేద సారం తిరుప్పావై

జంగారెడ్డిగూడెం: గోదాదేవి అనుగ్రహించిన తిరుప్పావై పాశురములలో సర్వ వేద సారం ఇమిడి ఉంటుందని గోకుల తిరుమల పారిజాతగిరి వేంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రధానార్చకులు నల్లూరు రవికుమారాచార్యులు తెలియజేశారు ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా 22వ రోజు తిరుమల తిరుపతి దేవస్థానములు ఆల్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు సౌజన్యంతో శుక్రవారం తిరుప్పావై ప్రవచన కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక అతి థిగా భద్రాచలం దేవస్థానం స్థానాచార్యులు ఇరగవరపు స్థల సాయి, వికాస తరంగిణి సభ్యులు పాల్గొన్నారని కార్యనిర్వహణ అధికారి మానికల రాంబాబు తెలిపారు. ఈ నెల 8న ఆదివారం ఉదయం 7గంటలకు ధను ర్మాసం 24వరోజు సందర్భంగా దీపోత్సవం నిర్వహిస్తామని కార్యనిర్వహణ అధికారి తెలిపారు.

వృత్తి విద్యా శిక్షణను వినియోగించుకోవాలి

బుట్టాయగూడెం: వృత్తి విద్యా శిక్షణలను వినియోగించుకుని మహిళలు అభివృద్ధి చెందాలని స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్ఎమ్ గంగాదేవి అన్నారు. బుట్టాయగూడెంలో మమతా సంస్థ ఆధ్వర్యంలో నెహ్రూ యువకేంద్రం సహకారంతో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. మమత సంస్థ డైరెక్టర్ కె. రాణి, ఇంగ్లీష్ బోధనా ఉపాధ్యాయులు పి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ద్వారకాతిరుమల: మండల కేంద్రమైన ద్వారకాతిరుమలకు శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్టు విద్యుత్ శాఖ ఏఈ నరసింహ స్వామి గురువారం తెలిపారు. వెంకటకృష్ణాపురంలోని 132/33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి, జి.కొత్తపల్లి లోని 33/11 కేవీ సబ్‌స్టేషన్ వరకు నూతనంగా 33 కేవీ ఫీడర్‌ను వేస్తున్నట్టు తెలిపారు.

భూ సర్వే వేగవంతం

బుట్టాయగూడెం: రెండు రోజుల్లో మండలంలో జగనన్న భూహక్కు రక్షా పత్రం సర్వే పనులను ప్రారంభించి సకాలంలో పూర్తి చేసేందుకు కృషి చేస్తామని ఇన్‌చార్జి ఎంపీడీఓ శ్రీహరి తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ జగనన్న భూహక్కు రక్షా పత్రం సర్వేకు సంబంధించి పీఆర్ అండ్ ఆర్‌డీ కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశాలు చేశారని చెప్పారు. వారి ఆదేశాల మేరకు సమగ్రమైన సర్వే వేగవంతం చేస్తామని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఎల్‌పీఓ నగేష్, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్‌లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ నవరత్నాల ద్వారా లబ్ధి



టి.నరసాపురంలో కొత్త పింఛన్‌ను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బాలరాజు



చింతలపూడిలో కొత్తగా మంజూరైన పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా

టి.నరసాపురం: గడచిన మూడున్నరేళ్ల జగనన్న ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి నవరత్న పథకాల ద్వారా లబ్ధిచేకూరిందని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. టి.నరసాపురం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం నూతనంగా మంజూరైన వైఎస్సార్ పింఛన్ కానుక పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నవరత్న పథకాల ద్వారా ఒక్కొక్క ఇంటికి రూ. 50వేల నుంచి రూ. 7లక్షల వరకు లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే బాలరాజు వివరించారు. టి.నరసాపురం మండలంలో ఇప్పటికే 7,703 మందికి పింఛన్లు పంపిణీ చేస్తుండగా, కొత్తగా మరో 312 మందికి పింఛన్ మంజూరైందని వివరించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పథకాలు అందించాలని సీఎం జగన్ ఆదేశించారన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పథకాల అమలు తీరును పరిశీలించి, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళుతున్నట్లు వివరించారు. నిరుపేదలకు ఆశ చూపి తొక్కిసలాటకు కారకుడై చంద్రబాబు ప్రజలను బలిగొంటున్నారని విమర్శించారు. రెండు సంఘటనల్లో 11 మంది మృతికి కారకుడైన చంద్రబాబుకు ఆయా కుటుంబాల ఉసురు తగులుతుందన్నారు.

వలంటీర్లు , సచివాలయ కన్వీనర్లకు శిక్షణ

వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లకు శిక్షణ కార్యక్రమాన్ని పోలవరం ఎమ్మెల్యే బాలరాజు శుక్రవారం నిర్వహించారు. టి.నరసాపురంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అవినీతికి, వివక్షకు తావు లేకుండా ప్రజలకు పథకాలు అందించడంలో వలంటీర్ల పాత్ర కీలకమని అన్నారు. వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గృహ సారథుల నియామకం సచివాలయాల కన్వీనర్లు విధులు, బాధ్యతల పై దిశా నిర్దేశం చేశారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ సామంతపూడి బాలసూర్యనారాయణ రాజు, ఎంపీపీ దారబోయిన లక్ష్మీ వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ దివ్యభారతి, సహకార సంఘ చైర్మన్ దేవరపల్లి ముత్తయ్య, నాయకులు దాసరి రాంబాబు, బొంతు అంజిబాబు, నిరీక్షణరావు, బోళ్ల రంగారావు, తహసిల్దార్ జేవీ సుబ్బారావు, ఎంపీడీవో స్వామి, సర్పంచ్‌లు మోదుగు సునంద, టి.శివమాధవి, జల్లా మూర్తి, జి.వెంకటేశ్వరరావు, సోయం బింధు, ఎంపీటీసీలు నార్లపాటి వెంకట్రావు, అర్జా బాలయ్య, రాంభాస్కర్‌రెడ్డి, గాది రాజేంద్రప్రసాద్ రెడ్డి , వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో 64 లక్షల మందికి పింఛన్లు

చింతలపూడి: రాష్ట్రంలో 64 లక్షల మందికి ప్రభుత్వం పింఛన్లు అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా పేర్కొన్నారు. స్థానిక ఆర్ఆర్ ఫంక్షన్ హాలులో శుక్రవారం కొత్తగా మంజూరైన లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఏఎంసీ చైర్ పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎలీజా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన వాగ్దానం మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విడతల వారీగా పింఛన్ సొమ్ము పెంచుకుంటూ వస్తున్నారని తెలిపారు. పచ్చ మీడియ మాత్రం పింఛన్లను తీసేస్తున్నారని అసత్య ప్రచారం చేస్తున్నారని చెప్పారు. దరఖాస్తు అందించిన వెంటనే అర్హులకు పింఛన్ మంజూరు చేస్తున్నామన్నారని తెలిపారు. ఉదయం 5 ఉదయం గంటలకే లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వలంటీర్లు పింఛన్లు అందిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు జరుతుంటే చంద్రబాబు మాత్రం ఇదేంఖర్మ అని ఊరూరా తిరుగుతూ రోడ్‌షోల పేరుతో అమాయక ప్రజల ప్రాణాలను హరిస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు గతంలో 600 హామీలు ఇచ్చి ఒక్కటీ నెరవేర్చ లేదని ఆరోపించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీల్లో నాలుగేళ్లకే 98 శాతం నెరవేర్చిన ఘనతను దక్కించుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్ పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి, ఎంపీపీ డా బి రాంబాబు నాయక్, జెడ్పీటీసీ ఎం నీరజా సుధాకర్, పట్టణ వైసీపీ కన్వీనర్ కొప్పుల నాగేశ్వరరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఎస్‌వరలక్ష్మి, గుత్తా కిషోర్, సొసైటీ చైర్మన్లు ఎ సుబ్బారావు, త్సల్లాబత్తుల శ్రీనివాసరావు, చుండూరి నాగేశ్వరరావు, అలవాల బాబు, సర్పంచ్‌లు కె యువరాజు, తాండ్ర రామకృష్ణ, హరిణి, చేపూరి సాయాకుమారి, తుల్లిమెల్లి రాణి, కె శివరామకృష్ణ, ఎంపీడీఓ మణి కుమారి, నగర పంచాయతీ కమిషనర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

శ్రామిక మహిళలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



విజేతలకు బహుమతులు అందజేస్తున్న లంక వెంకటేశ్వరరావు

చింతలపూడి: ప్రభుత్వాలు శ్రామిక మహిళలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఏలూరు జిల్లా రిజిస్ట్రార్ అండ్ ఆడిట్ ఆఫీసర్ బీసీ కులాల జేఏసీ చైర్మన్ లంక వెంకటేశ్వరరావు అన్నారు. చింతలపూడి మండలం రాఘవపురంలో చింతలపూడి మండలం నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు పరిమి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మండల స్థాయి ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏలూరు జిల్లా రిజిస్ట్రార్ అండ్ ఆడిట్ ఆఫీసర్ బీసీ కులాల జేఏసీ లంక వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండలంలోని నాయీ బ్రాహ్మణ మహిళలు ఉత్సాహంగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలుపొందిన వారికి పెద్దారపు రోజా మొదటి బహుమతి 9 తులాల వెండి పట్టీలు, రెండో బహుమతి పరిమి గీతారాణి వెండి కుందులు, మూడో బహుమతి పరిమి నాగ భవాని గ్యాస్ స్టవ్ గెలుపొందారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పెర్ల నాగరాజు, ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర సెక్రటరీ కేవీవీ సత్యనారాయణ, ఏలూరు జిల్లా నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు కొప్పాక వెంకటేశ్వరరావు, చింతలపూడి మండల నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ముఖ్య సలహాదారు ఆచంట సాయి, రాఘవపురం మాజీ సర్పంచ్ మాటూరి వెంకటరామయ్య, గిరి భోగారావు, చుండూరు కిషోర్, మాటూరు అనిల్ పాల్గొన్నారు.

వాసవీమాత ఆలయంలో అన్నదానం



జంగారెడ్డిగూడెం వాసవీమాత ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం వాసవీ కన్యక పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో దాతల సహకారంతో వారానికి ఒకరోజు అనగా ప్రతీ శుక్రవారం మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు దూబగుంట్ల బాపిరాజు మాట్లాడుతూ పుట్టిన రోజులు, పెళ్లి రోజులు, మొదటి జీతం అందుకున్న ఉద్యోగులు శుభ సందర్భాలను పురస్కరించుకుని అమ్మవారి ఆలయంలో అన్నదానం చేసేందుకు సహకరించే దాతలందరికీ పట్టణ ఆర్యవైశ్య సంఘం ధన్యవాదములు తెలుపుతోంది అని తెలిపారు. ఈవారం పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు కంచర్ల బాల కృష్ణ, శైలజల, వారి కుమారుడు చంద్రహాస్, శైలజ దంపతుల కుమార్తె చిరంజీవి భవిక పేరున అన్నప్రసాద వితరణ నిర్వహించారు. సాయంత్రం వందనపు కృష్ణకుమారి ఆధ్వర్యంలో మహిళలతో సామూహిక లలిత సహస్రనామ పారాయణ, మణిద్వీప వర్ణన, శివ లింగాష్టకం, వాసవీ నామజపం, వాసవీ హారతి తదితర పూజాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు వందనపు వేంకటేశ్వర రావు, వంకదారి నాగేశ్వర రావు, కౌన్సిలర్ తడికమళ్ళ మురళి, తడికమళ్ళ పరమహంస, వాసవీ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ప్రగళ్ళపాటి కాశి, పట్టణ ఆర్యవైశ్య సంఘం కోశాధికారి గుళ్ళపూడి శ్రీనివాసరావు, నాగసూరి వసంతకుమార్, చిట్లూరి ధనరాజు, కొదుమూరి శేఖరం, నాగరాజు, ముత్తా ఘంటారావు పాల్గొన్నారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదం



వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న కుక్కునూరు సీఐ సత్యనారాయణ

వేలేరుపాడు: మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని, కుక్కునూరు సీఐ సత్యనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం ఇక్కడి పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న మండలస్థాయి వాలీబాల్ పోటీలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఏజెన్సీలో గిరిజన యువకులు పెడదోవ పట్టకుండా ఉండేందుకు సంప్రదాయ క్రీడలు ప్రయోజనం చేకూరుస్తాయన్నారు. వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి రూ.10,116, ద్వితీయ బహుమతి రూ.5,116 అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేలేరుపాడు ఎస్సై శ్రీనివాసరావు, ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ గుజ్జా రామలక్ష్మి, ఎంపీపీ వాళ్ళ లక్ష్మీదేవి, సర్పంచ్‌లు కట్టి ఉదయ్‌కిరణ్, లక్ష్మణ్, కోఆప్షన్ మెంబర్ షౌకత్‌హుస్సేన్, ఎంపీటీసీ కొమర్రాజు రాంబాబు, వైసీపీ మండల కన్వీనర్ కేసగాని శ్రీనివాసగౌడ్, కామినేని వెంకటేశ్వరావు, గుద్దేటి భాస్కర్ పాల్గొన్నారు.

కోడిపందేలు, పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు

కామవరపుకోట: మండలంలో కోడిపందేలు పేకాట, గుండాట వంటి జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని తడికలపూడి ఎస్సై కె.వెంకన్న అన్నారు. హైకోర్టు ఉత్తర్వులు ప్రకారం ఎస్పీ రాహుల్ దేశ్ శర్మ ఆదేశాల మేరకు మండలంలో కళ్ళచెరువు గ్రామ సచివాలయంలో గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు మండలంలో ఇప్పటి వరకు 35 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

సంప్రదాయ క్రీడలే ముద్దు

కుక్కునూరు: సంక్రాంతి సందర్భంగా పేకాట, గుండాట, కోడిపందేలు తదితర జూద క్రీడల జోలికి వెళ్లకుండా యువత సంప్రదాయ క్రీడలైన వాలీబాల్, కబడ్డీ తదితర పోటీల్లో పాల్గొని సంక్రాంతి సంబరాలను జరుపుకోవాలని కుక్కునూర్ ఎస్సై శ్రీనివాస్ సూచించారు.శుక్రవారం కుక్కునూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద జూద క్రీడలను ఆడకుండా ఉంటామంటూ ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.

జూద క్రీడలు నిర్వహిస్తే కఠిన చర్యలు

కొయ్యలగూడెం: జూద క్రీడలకు ఆస్కారం లేకుండా రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ చూపాలని తహసీల్దార్ నాగమణి పేర్కొన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో ఎంపీడీవో కేఆర్ఎస్ కృష్ణ ప్రసాద్‌తో కలిసి గ్రామ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు.

సంప్రదాయ క్రీడాపోటీలు నిర్వహించాలి

ద్వారకాతిరుమల: జూద క్రీడలను నిర్వహించే వారిపై చర్యలు తప్పవని ఎస్సై టి.సుధీర్ హెచ్చరించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఏవీ సుబ్బరాయన్ ఆధ్వర్యంలో శుక్రవారం సచివాలయ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో చట్టాలపై అవగాహన కల్పించారు.

పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ పాలన



తిరుమలాపురంలో పథకాల లబ్ధిదారులకు బ్రోచర్ అందజేస్తున్న ఎమ్మెల్యే ఎలీజా

జంగారెడ్డిగూడెం రూరల్: పేదల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన అందిస్తున్నారని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. జంగారెడ్డిగూడెం మండలం తిరుమలాపురంలో రెండో రోజు శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే ఎలీజా ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ఎలా అందుతున్నాయని లబ్ధిదారులతో నేరుగా ఎమ్మెల్యే మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో పథకాలు అందని అనేక మంది ప్రస్తుతం పథకాల లబ్ధిపొందుతూ ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. నవరత్నాల పథకాలతో ప్రతీ కుటుంబం లబ్ధి పొందుతున్నారని ఎమ్మెల్యే ఎలీజా అన్నారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ప్రజల కష్టాలు తెలుసుకుని నేను విన్నాను, నేను ఉన్నాను అంటూ ఇచ్చిన హామీలన్నీ అధికారంలోకి వచ్చాక నెరవేర్చారన్నారు. నాడు- నేడు కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దారని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు పథకాలు అందచడం ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారన్నారు. వైఎస్సార్ సీపీ సంక్షేమ పాలనను చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక లేనిపోని విమర్శలు చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, సర్పంచ్ కనపర్తి శ్రీనువాస్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, సొసైటీ చైర్మన్ రాజులపాటి అన్నవరం, ఎంపీటీసీ వేముల రత్నకుమారి, కోఆప్షన్ సభ్యులు లాల్ అహ్మద్, వైఎస్సార్‌సీపీ నాయకులు గురజాల పార్థశారి, కనుపర్తి వేణుమాధవ్, వేముల చంటి పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలి

బుట్టాయగూడెం: ప్రకృతి వ్యవసాయంపై గిరిజన రైతులు పూర్తి అవగాహన పెంచుకోవాలని ప్రకృతి వ్యవసాయ సీఆర్‌పి జి. లక్ష్మి అన్నారు. మండలంలోని బండార్లగూడెం, రవ్వారిగూడెంలో జీడిమామిడి తోటలకు ప్రకృతి సిద్ధంగా తయారు చేసిన జీవామృతం పిచికారీ పనులను పరిశీలించారు. జీవామృతం తయారీ విధానాన్ని గిరిజన రైతులకు వివరించారు. బుట్టాయగూడెం మండలంలోని పలు గ్రామాల్లో పంటల సాగులో రైతులు కషాయాలు, ద్రవజాలను వినియోగించాలని కోరారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సీహెచ్ వెంకటేశ్వరరావు, కుమార్‌బాబు, కె. చలపతిరావు పాల్గొన్నారు.

నేడు పోలవరంలో 'గడపగడపకు'

పోలవరం రూరల్: పోలవరంలో సచివాలయం -2 పరిధిలో శనివారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం నిర్వహించనున్నట్టు వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు బుగ్గా మురళీకృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే తెల్లం బాలరాజు హాజరై ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరుపై ఇంటింటికీ వెళ్లి ప్రజల నుంచి తెలుసుకుంటారన్నారు. ఈ కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలన్నారు.

పశు వైద్యానికి ప్రాధాన్యత

కొయ్యలగూడెం: పశువైద్యానికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మీ అన్నారు. ఈ నేపథ్యంలోనే పశువులకు వైద్య సహాయం అందించేందుకు అంబులెన్స్‌లను కేటాయించినట్టు ఆమె పేర్కొన్నారు. శుక్రవారం యర్రంపేట పశు వైద్య కేంద్రం వైద్యులు పి.అపురూప ఆధ్వర్యంలో శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాధుల నివారణకు సంబంధించిన ఔషధాలను అందించారు. ఏడీ పీఎస్‌వీ శేఖర్, పశు వైద్యులు జయలక్ష్మీప్రసన్న, సర్పంచ్ ఏలేటి చిన్న తుక్కయ్య, ఎంపీటీసీ తమ్మిర్చి బ్రహ్మయ్య పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్ పింఛన్ కానుక పంపిణీ

కామవరపుకోట: మండలంలో వైఎస్సార్ కొత్త పింఛన్లు పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహిస్తామని వైసీపీ మండల కన్వీనర్ మిడతా రమేష్‌బాబు శుక్రవారం తెలిపారు. స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో శనివారం ఉదయం 10 గంటలకు చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా కొత్త పెన్షన్లు పంపిణీ చేస్తారన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి, జెడ్పీటీసీ కడిమి రమేష్ పాల్గొంటారన్నారు ఈ కార్యక్రమానికి మండలంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు జయప్రదం చేయాలని కోరారు.


నూకాలమ్మ ఆలయానికి రూ.25,116 విరాళం




దాతలను సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని అందిస్తున్న కమిటీ సభ్యులు

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం నూకాలమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధి కోసం దాతలు విరివిగా సహకరిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ రాజాన సత్యనారాయణ(పండు) తెలిపారు. శుక్రవారం సందర్భంగా అమ్మవారిని విశేషంగా అలంకరించి పూజలు నిర్వహించారు. కౌన్సిలర్ ముప్పాని రమణ, సత్యనారాయణ దంపతులు, మైరెడ్డి జగదీష్, లలితా భవానీ, పసుమర్తి గుప్త, రమాదేవి, అమ్మవారిని దర్శించుకున్నారు. కమిటీ చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ మాట్లాడుతూ అమ్మ వారి ఆలయ అభివృద్ధికి మిడత సుబ్బారావు, లక్ష్మీ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు మిడత పెంటయ్య, గిరిజామనోహరి కుటుంబ సభ్యులు రూ. 25,116 విరాళంగా అందజేసినట్లు తెలిపారు. దాత కుటుంబ సభ్యులకు ఆలయ మర్యాదలతో అమ్మవారి శేష వస్త్రాన్ని, చిత్ర పటాన్ని అందించి వేద ఆశీర్వాదంతో ఘనంగా సత్కరించారు.

విద్యారంగ అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి



చింతలపూడిలో విద్యార్థులకు ట్యాబ్‌లను అందజేస్తున్న ఎమ్మెల్యే ఎలీజా



టి.నరసాపురంలో విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

చింతలపూడి: రాష్ట్రంలో విద్యారంగం అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యతనిస్తున్నారని ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. స్థానిక సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో శుక్రవారం 8వ తరగతి విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎలీజా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన ట్యాబ్‌లు అందజేయడం దేశంలో ఇదే ప్రథమమని అన్నారు. పట్టణ వైసీపీ కన్వీనర్ కొప్పుల నాగేశ్వరరావు, సొసైటీ అధ్యక్షులు త్సల్లాబత్తుల శ్రీనివాసరావు, ఎ సుబ్బారావు, అలవాలబాబు, చుండూరి నాగేశ్వరరావు, ఏఎంసీ డైరెక్టర్ ఎం ఇమ్మానియేలు, ఎస్ కాంతారావు, సర్పంచ్‌లు కె యువరాజు, యడ్ల మోహన్‌రావు, ఎం దిలీప్, రామరాజునాయక్, కె ఏలియ్య , ఎస్ దుర్గారావు, వెంపా కృష్ణ, గోల్కొండ సురేష్ పాల్గొన్నారు.

విద్యావ్యవస్థ పటిష్టతకు రూ. 58వేల కోట్ల నిధులు

టి.నరసాపురం: రాష్ట్రంలో విద్యావ్యవస్థ పటిష్టతకు రూ. 58వేల కోట్లు ఖర్చుచేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. టి.నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ట్యాబ్‌లను శుక్రవారం ఎమ్మెల్యే బాలరాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టి.నరసాపురంలోని 529మంది విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులంతా విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. జెడ్పీటీసీ సామంతపూడి బాల సూర్యనారాయణరాజు, ఎంపీపీ దారబోయిన లక్ష్మీ వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ దివ్యభారతి, సహకార సంఘం చైర్మన్ దేవరపల్లి ముత్తయ్య, సర్పంచ్ మోదుగు సునంద, ఎంపీటీసీలు నార్లపాటి వెంకట్రావు, అర్జా బాలయ్య, నాయకులు దాసరి రాంబాబు, దేవరపల్లి సీతారామ్ ప్రసాద్, కన్నం సర్వేశ్వరరావు, కటకం మల్లికార్జున రావు, ఎంఈవో టి.రామ్మూర్తి పాల్గొన్నారు.